క్లుప్తంగా

'వైఎస్సార్ చేయూత'ను విజయవంతం చేయండి

పూసపాటిరేగ: మండల కేంద్రంలోని రెండో సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించనున్న వైఎస్సార్ చేయూత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు మంజూరు చేశారని చెప్పారు. చేయూత కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం. రాధిక, వెలుగు ఏపీఎం పెంటం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ


సతివాడలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సతివాడ గ్రామంలో జగనన్న ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగనన్న పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసి నాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

సాయి సుప్రియకు పురస్కారం

విజయనగరం టౌన్: జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఉన్న శ్రీ త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో సోమవారం రాత్రి నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా పలువురికి నవరత్న మహిళా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన ప్రముఖ భరతనాట్య కళాకారిణి, రంగస్థల నటి సాయి సుప్రియను పురస్కారంతో సత్కరించారు. ఫౌండేషన్ చైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వీవీ రాఘవ రెడ్డి, అతిథుల చేతుల మీదుగా పురస్కారం అందుకున్న సాయిసుప్రియను జిల్లాకు చెందిన పలువురు అభినందించారు.

ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శంకరరావు

విజయనగరం ఫూల్‌బాగ్: ఎన్నికల బాండ్ల వివరాలను వెంటనే ఎస్‌బీఐ వెల్లడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బీఐ వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు ప్రకటించిన విషయం తెలిసిందేనన్నారు. ఈ క్రమంలో ఆయా బాండ్లను ఎవరెవరు కొన్నారు.. ఎవరికి ఇచ్చారో తెలియజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి. రమణ, రవికుమార్, త్రినాథ్, హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

సెంచూరియన్‌లో మహిళా దినోత్సవం

నెల్లిమర్ల రూరల్: మండలంలోని టెక్కలి సెంచూరియన్ యూనివర్సిటీలో మహిళా దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ అధ్యాపకురాలు, ప్రొఫెసర్ శాంతమ్మతో పాటు వర్సిటీలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని ఘనంగా సత్కరించారు. మహిళలను గౌరవించాలని వీసీ ప్రశాంతకుమార్ మహంతి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ

విజయనగరం అర్బన్: ఆర్టీసీ కాంప్లెక్స్‌లో విడిచిపెట్టిన హ్యాండ్‌బ్యాగ్‌ను ప్రయాణికురాలికి అందజేసి తమ నిజాయితీని చాటుకున్నారు కండక్టర్లు తిరుపతి, శివ. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని తోటపాలెంనకు చెందిన బూర్లి పద్మ సోమవారం ఉదయం కాంప్లెక్స్‌లోని ఓ సీట్‌పై హ్యాండ్‌బ్యాగ్ మరిచిపోయి విశాఖకు వెళ్లే బస్సు ఎక్కిపోయింది. కొద్దిసేపటికి సీట్‌పై హ్యాండ్‌బ్యాగ్ ఉండడాన్ని కండక్టర్లు తిరుపతి, శివ గుర్తించి, స్టేషన్‌మాస్టర్ సత్యనారాయణకు అప్పగించారు. విషయాన్ని పద్మజకు తెలియజేయడంతో ఆమె వచ్చి బ్యాగ్ తీసుకుని, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసింది.

వేదిక మ్యాథ్స్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

పూసపాటిరేగ: రాష్ట్ర స్థాయిలో జరిగిన వేదిక మ్యాథ్స్ పోటీలలో ఓక్‌ల్యాండ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈనెల 10వ తేదీన విజయవాడలో జరిగిన పోటీలలో పాఠశాలకు చెందిన నడుపూరి దీపిక రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానంలో.. నవిరి దుర్గాప్రసాద్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ మేరకు విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రవి, కరస్పాండెంట్ సీహెచ్ శ్రీనివాస్, చైర్మన్ శివన్నారాయణ, తదితరులు అభినందించారు.

జరజాపుపేటలో.. అభివృద్ధి బాట...


ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు భవనాలు

- రూ. 1.18 కోట్లతో కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణాలు
- రూ. 1.11 కోట్లతో ఆస్పత్రి
- రూ. 1.94 కోట్లతో పాఠశాలల అభివృద్ధి
- సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన ప్రత్యక్ష లబ్ధి రూ. 56 కోట్లు
- పరోక్షంగా చేకూరిన లబ్ధి రూ. 13 కోట్లు
- జగనన్న కాలనీలో 135 ఇళ్ల నిర్మాణం
- రూ. 34. 96 కోట్లతో వాటర్ ట్యాంక్‌ల ఏర్పాటు


చంపావతినది వద్ద నిర్మిస్తున్న వాటర్‌ట్యాంక్


సముద్రపు వీధిలో నిర్మించిన సీసీ రోడ్డు

నెల్లిమర్ల: అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న జరజాపుపేటలో నేడు అభివృద్ధి పరుగులు పెడుతోంది.. గతంలో ఎన్నో ప్రభుత్వాలు పాలించినా ఆ గ్రామాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు.. ఎన్నో సమస్యలతో ప్రజలు సతమతమవుతున్న సమయంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గ్రామాల అభివృద్ధికి నడుం బిగించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే పాలన తీసుకువచ్చారు. ఏ పని కావాలన్నా మండల, జిల్లా కేంద్రాలకు పరుగులు తీయాల్సిన అవసరం లేకుండా ఉన్న ఊరిలోనే జరిగిపోయేలా ఏర్పాట్లు చేశారు. విద్య, వైద్యరంగాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చి గ్రామాల అభివృద్ధికి నడుం బిగించారు. ఈ క్రమంలో జరజాపుపేట ఎంతో అభివృద్ధి చెందిది. ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకే అందజేశారు. లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు నగదు జమ చేసి దళారీ వ్యవస్థకు చెక్ పెట్టారు. గ్రామంలోని లబిదారులకు 25 ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు (డీబీటీ) బదిలీ కింద రూ. 56 కోట్లు.. పరోక్ష ప్రయోజనం (నాన్ డీబీటీ) కింద మరో 13 కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది. అలాగే మనబడి నాడు –నేడు పథకంలో భాగంగా కోటీ 94 లక్షల రూపాయలతో మెండివీధి, ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల, జరజాపుపేట ఉన్నత పాఠశాలలను అభివృద్ధి చేశారు.




జరజాపుపేటలో జగనన్న కాలనీ


జరజాపుపేటలోని నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

సొంతింటి కల నెరవేరింది



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఇంటి స్థలంతో పాటు ఇంటిని మంజూరు చేశారు. ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకుని సొంతింటి కల నెరవేర్చుకున్నాం. జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం.

– మద్దిల కొండ, లబ్ధిదారు, 17వ వార్డు, జరజాపుపేట

కొడుకులా ఆదుకుంటున్నాడు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారమే పింఛన్ పథకాన్ని పెంచుతూ రూ.3 వేలు అందిస్తున్నారు. అది కూడా గ్రామ వలంటీర్లు పొద్దు పొడవక ముందే ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటికి తీసుకువచ్చి అందిస్తున్నారు. సీఎం జగన్ కొడుకులా ఆదుకుంటున్నాడు.

– నల్లి మల్లేష్, ఫింఛనుదారుడు, 17వ వార్డు, జరజాపుపేట

ప్రజల చెంతకే పాలన..



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలతో ప్రజల చెంతనే 540కి పైగా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. గ్రామాల్లో రోడ్లు, భవనాల నిర్మాణంతో సంపద సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానిది.

– తుమ్మ భారతి, వార్డు కౌన్సిలర్, జరజాపుపేట

సంక్షేమమే లక్ష్యంగా....



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సత్సంకల్పానికి తోడు స్థానిక ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సహకారంతో ఐదేళ్లలో గ్రామ అభివృద్ధికి కృషి చేశాం. స్థానిక నాయకుల సహకారం తోడై ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాం. గ్రామ సచివాలయ పరిధిలోనే సంక్షేమం, అభివృద్ధికి సుమారు రూ. 56 కోట్లు ఖర్చు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుంది.

– సముద్రపు రామారావు, వైస్ చైర్మన్, నెల్లిమర్ల నగర పంచాయతీ

సుందరంగా సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం

జరజాపుపేటలో రెండు వార్డు వార్డుసచివాలయాల పరిధిలోని 1, 16, 17, 18, 19, 20 వార్డుల్లో ఎటువైపు చూసినా కొత్తగా వేసిన సీసీ రోడ్లు, కాలువలే కనిపిస్తున్నాయి. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు చొరవతో వార్డు సచివాలయాల పరిధిలో సముద్రపు వీధి, మొండివీధి, కాపు వీధుల్లో కాలువల నిర్మాణానికి 61,65,000 రూపాయలు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 56కోట్ల 78 లక్షలు వచ్చించారు.

మెరుగైన వైద్యసేవలు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జరజాపుపేటలో కోటీ 11 లక్షల 70 వేల రూపాయలతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించారు. దీంతో జరజాపుపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన మొయిద, నారాయణపట్నం, పూతికపేట, కొండగుంపాం, కొండవెలగాడ, గరికపేట గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయి. అన్ని సదుపాయాలతో పాటు ఇద్దరు రెగ్యులర్ వైద్యులు అందుబాటులో ఉంటున్నారు.

తాగునీటికి ఇబ్బంది లేకుండా....

జరజాపుపేట వాసులు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రూ.34 కోట్ల 96 లక్షలతో వాటర్ ట్యాంకులను నిర్మిస్తున్నారు. మరికొద్ది రోజుల్లో నిర్మాణాలు పూర్తికానున్నాయి. తాగునీటి సమస్య పరిష్కారానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఇంతవరకు సొంతింటికి నోచుకోని వారందరికీ జగనన్న కాలనీల్లో స్థలాలు మంజూరు చేసి, నిర్మాణానికి ఆర్థిక సాయం కూడా చేశారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు

- వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి


లక్‌పతి దీదీ సర్టిఫికెట్లు అందుకున్న మహిళలతో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, తదితరులు

భోగాపురం: డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటు అందిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో పీఎంఈజీపీ, ఇతర స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థిక పురోగతి సాధించిన డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు లక్‌పతి దీదీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు లక్షాధికారులు కావాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని చెప్పారు. రుణం తీసుకుని సక్రమంగా చెల్లిస్తున్న లబ్ధిదారులు, ఇతరులు కూడా లక్షాధికారులు అయ్యేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి చంద్రకళ, ఏపీఎం రమణ, డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి..

- రెల్లి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధుసూదన్


కల్యాణ మంటపాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ మధుసూదన్

విజయనగరం: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని రెల్లి కుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధుసూదన్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్ జొన్నగుడ్డి ప్రాంతంలో రూ. 36.50 లక్షలతో నిర్మించిన కల్యాణ మంటపంతో పాటు రూ. 6.10 లక్షలతో పునఃనిర్మించిన కమ్యూనిటీ భవనాలను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రెల్లి కుల కార్పొరేషన్ చైర్మన్ మధుసూదన్ మాట్లాడుతూ.. విజయనగరం జిల్లా కేంద్రాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. రూ. 42.10 లక్షలతో ఏర్పాటు చేసిన కల్యాణ మంటపం, కమ్యూనిటీ హాల్ తమ వర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కుమారస్వామి, ప్రసాద్ మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం సామాజిక భవనాలను పూర్తి చేసిన ఘనత కోలగట్ల వీరభద్రస్వామికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మేయర్ వి. విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, స్థానిక కార్పొరేటర్ దుప్పాడ సునీత, మాజీ కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

విజయనగరంలో యువభేరి రేపు

- వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సంగంరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న యువజన విభాగం నాయకులు

విజయనగరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఇంతవరకు జరిగిన మేలును వివరిస్తూ ఈనెల 13న విజయనగరం జిల్లా కేంద్రంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో యువభేరి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సంగంరెడ్డి బంగారునాయుడు, గుడిశె ఈశ్వర్‌కౌశిక్, అల్లు చాణక్య తెలిపారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నివాసంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఆరోజు సాయంత్రం వైఎస్సార్ జంక్షన్ వద్ద నుంచి ప్రారంభించే నడక ర్యాలీ ఎస్‌బీఐ మెయిన్‌బ్రాంచ్, దాబాతోట, కన్యకాపరమేశ్వరి ఆలయ జంక్షన్, గంటస్తంభం జంక్షన్, మెయిన్ రోడ్డు మీదుగా ఉత్తరాంధ్రుల కల్పవల్లి పైడితల్లి ఆయలం వరకు సాగుతుందని చెప్పారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా యువత పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు జీవి రంగారావు, బందారు ఆనందరావు, బోడసింగి ఈశ్వరరావు, లెంక నరేష్, బాలి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత పోలింగ్‌కు సహకరించండి..

భోగాపురం: ప్రశాంత పోలింగ్ నిర్వహణకు ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరం అందిచాలని భోగాపురం సీఐ రవికుమార్ కోరారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో మండలంలోని చేపలకంచేరు, ముక్కాం, ముంజేరు, పోలిపల్లి గ్రామాల్లో కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బందితో సోమవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నేప థ్యంలో రౌడీషీటర్లు, వివాదాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు.

స్వర్గధామం ప్రారంభం


నెల్లిమర్లలో స్వర్గధామాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

నెల్లిమర్ల: నగర పంచాయతీలో స్వర్గధామాన్ని నిర్మించి, శాశ్వత పరిష్కారం చూపడం గొప్ప విషయమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు అన్నారు. పట్టణ పరిధిలోని చంపావతి నది ఒడ్డున దాతల సహకారంతో వైఎస్సార్‌సీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన స్వర్గధామాన్ని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో చిరకాలంగా ఉన్న శ్మశానం సమస్యకు తన అనుచరులతో కలిసి చిక్కాల శాశ్వత పరిష్కారం చూపించారని తెలిపారు. ఇటువంటి గొప్పపనికి తన వంతుగా రూ. 3.5 లక్షలు విరాళం అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే తన వంతుగా లక్ష రూపాయల సాయం అందిస్తానని ఎమ్మెల్సీ ప్రకటించారు.

స్థలం కొనుగోలు చేస్తాం..

నగర పంచాయతీకి సంబంధించి 1400 కుటుంబాలకు ఇళ్లస్థలాల సమస్య ఉందని, దాని కోసం ప్రైవేట్ భూమి కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే బడ్డుకొండ తెలిపారు. జూట్ మిల్లు ఆధీనంలో ఉన్న సుమారు 200 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని, ఆ భూమిని వినియోగించుకోవాలని వైఎస్సార్‌సీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు సాంబశివరావు సూచించారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ చిక్కాల అరుణకుమారి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైస్ చైర్మన్ కారుకొండ కృష్ణారావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, కౌన్సిలర్లు చిక్కాల సంతోష్‌కుమార్, బూర సుజాత, జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స
- గ్రామాల్లో ప్రభుత్వ భవనాలు ప్రారంభం


తంగుడుబిల్లిలో వెల్‌నెస్ భవనం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స

నెల్లిమర్ల రూరల్: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని సతివాడ, తంగుడుబిల్లి గ్రామాల్లో రూ.68.68 లక్షల నిధులతో ఇటీవల నూతనంగా నిర్మించిన వెల్‌నెస్, రైతుభరోసా కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను సీఎం జగనన్న తూ.చా తప్పకుండా నెరవేర్చారన్నారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు విశేష సేవలు అందుతున్నాయని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా గ్రామాల్లో వెల్‌నెస్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అవసరమైన సిబ్బందిని నియమించి ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరెక్కడా అమలు కావడం లేదని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠంనాయుడు, సర్పంచ్‌లు పిన్నింటి చిన అప్పలనాయుడు, పప్పల భాస్కరరావు, రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సత్యనారాయణ, చందక చిన్నంనాయుడు, రైతు కమిటీ మండల అధ్యక్షుడు జమ్ము అప్పలనాయుడు, నాయకులు రెడ్డి సూర్యనారాయణ, పాలూరి తిరుపతిరావు, నాగేశ్వరరావు, లెంక నారాయణరావు, దుర్గారావు, తాతినాయుడు, పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు..

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి


29వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన రోడ్లను ప్రారంభిస్తున్న కోలగట్ల, తదితరులు

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలను రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 29వ డివిజన్ పరిధిలో గల మహాలక్ష్మి నగర్‌లో రూ. 50.70 లక్షలతో నూతనంగా నిర్మించిన మూడు సీసీ రోడ్లను మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణిలతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ.. సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పనిచేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగా 29వ డివిజన్‌లో ఇప్పటివరకు 8 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఎన్నో ఏళ్లుగా రహదారిలేని అనేక ప్రాంతాలకు సీసీ రోడ్లు వేశారని తెలిపారు. మరోసారి కోలగట్లను శాసనసభ్యుడిగా గెలిపిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో యువజన నాయకులు ఈశ్వర్ కౌశిక్, అచ్చిరెడ్డి, నాగిరెడ్డి, గుణ, తదితరులు పాల్గొన్నారు.

'లక్‌పతి దీదీ'లకు ప్రధాని మోదీ ప్రశంసలు


బ్యాంక్ లింకేజీ మెగా చెక్కును విడుదల చేసిన డీఆర్‌డీఏ పీడీ కల్యాణ చక్రవర్తి

విజయనగరం అర్బన్: జిల్లాలోని లక్షల రూపాయల ఆదాయంతో వ్యాపారాలు చేస్తున్న పొదుపు సంఘాల మహిళలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నుంచి ప్రశంసలు లభించాయి. దేశ వ్యాప్తంగా ఏడాదికి లక్షల రూపాయల ఆదాయం తెచ్చుకుంటున్న అక్కచెల్లెమ్మలతో ఆయన సోమవారం వెబ్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. స్థానిక కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వెబ్ కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ పీడీ ఎ.కల్యాణ చక్రవర్తి, ఎల్‌డీఎం ఎ.శ్రీనివాసరావు, ఏపీడీలు కె. సావిత్రి, జయశ్రీ, రాజ్‌కుమార్‌తో పాటు జిల్లాకి చెందిన 'లక్ పతి దీదీ' పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘంలో ఉన్న ప్రతి మహిళా లఖ్ పతి దీదీగా ఎదగాలన్నారు. అనంతరం జీవనోపాధుల ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా వ్యాపారవేత్తలకు డీఆర్‌డీఏ పీడీ ఎ. కల్యాణచక్రవర్తి, ఎల్‌డీఓ శ్రీనివాసరావు చేతుల మీదుగా బ్యాంక్ లింకేజీ మెగా చెక్కును విడుదల చేశారు.